


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల

నిర్మల్ - కొమరం భీం

ఆసిఫాబాద్

శుక్రవారం 05 డిసెంబర్ 2025 పేజీలు 06


ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా

## అధికారులు సమన్వయంతో పని చేయాలి



◆ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి ◆ జిల్లాలో 335 గ్రామపంచాయతీలు ◆ 2 వేల 874 వార్డు స్థానాలు ◆ 3 విడతలలో 87 జోన్ లుగా ఏర్పాటు చేయడం జరిగింది
◆ మొదటి విడత ఎన్నికలలో భాగంగా ఈ నెల 10వ తేదీన
◆ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భావన సమావేశ మందిరంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్రీనివాస్, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల నిర్వహణపై మండల ప్రత్యేక అధికారులు, నోడల్ అధికారులు, జోనల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు 3 విడతలుగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, మండల ప్రత్యేక అధికారులు, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

మిగితా.. 2లో

నామినేషన్ ప్రక్రియ

## సమర్థవంతంగా చేపట్టాలి



● నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చే నామినేషన్లను తీసుకోకూడదు ● నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితాలో పూర్తి వివరాలతో రూపొందించాలి
● ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నూతన బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలి
● పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు అంశాల పై అప్రమత్తంగా ఉండాలి ● జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో 3వ విడత నామినేషన్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని భీమారం మండలంలో భీమారం, పోలంపల్లి, ఆరేపల్లి గ్రామాలకు భీమారం గ్రామపంచాయతీ, బూర్గుపల్లి, నర్సింగాపూర్ (బి) గ్రామాలకు బూర్గుపల్లి గ్రామపంచాయతీ, దాంపూర్, ధర్మారం,కాజిపల్లి గ్రామాలకు కాజిపల్లి గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్, సి.ఐ.నవీన్‌లతో కలిసి సందర్శించి నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చే నామినేషన్లను తీసుకోకూడదని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితాలో పూర్తి వివరాలతో రూపొందించాలని, ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నూతన బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలని తెలిపారు.

( మిగితా..2లో )

గ్రామ పంచాయతీ ఎన్నికలను

## పారదర్శకంగా నిర్వహించాలి

**- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

**నిర్మల్ ప్రతినిధి ,డిసెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్ :**

గ్రామపంచాయతీ ఎన్నికలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు.

( మిగితా...2లో )



ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా రోశయ్య సేవలు

## చిరస్మరణీయం

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,డిసెంబర్ 4, సూర్య మేజర్ న్యూస్ :**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా,తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్‌గా పనిచేసిన కొణిజేటి రోశయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.

( మిగితా...2లో )



రౌడీ షీటర్ల కదలికలపై

## ప్రత్యేక నిఘా

....అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీ చేసిన మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్


2లో



పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా

## నిర్వహించాలి

**- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**



**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్ :**


స్థానిక సంస్థల ఎన్నికలలో పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల కమిషన్ సభ్యులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులతో పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల చివరి విడత నామినేషన్ల ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. 3వ విడతలో నిర్వహించే ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

(మిగితా..3లో)

గ్రామపంచాయతీ ఎన్నికలను

## పక్బందీగా నిర్వహించాలి

**-రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**



**ఆదిలాబాదు ,సూర్య మేజర్ న్యూస్ :**

గ్రామపంచాయతీ ఎన్నికలను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పక్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో హైద్రాబాదు నుండి ఆమె వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో భాగంగా ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని, ఉపసర్పంచ్ ఎన్నికల ఎన్నిక పారదర్శంగా జరపాలన్నారు. ఇప్పటివరకు పూర్తి చేసిన నామినేషన్ల ప్రక్రియ, ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు సభ్యుల వివరాలను జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలకు పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు అందరికీ శిక్షణను పూర్తి చేయాలని చెప్పారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులందరూ పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

( మిగితా...2లో )

సూర్య www.suryaa.com
శుక్రవారం 05 డిసెంబర్ 2025

# నామినేషన్ ప్రక్రియ సమర్ధవంతంగా చేపట్టాలి

**- నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చే నామినేషన్లను తీసుకోకూడదు - నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితాలో పూర్తి వివరాలతో రూపొందించాలి - ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నూతన బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలి - పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు అంశాల పై అప్రమత్తంగా ఉండాలి - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

మొదట పేజ తరువాయి...



ఎన్నికల గుర్తుల కేటాయింపులు జాగ్రత్త వహించాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు అవసరమైన సామాగ్రి జిల్లాలో అందుబాటులో ఉందని, అవసరం మేరకు వినియోగించుకోవాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్



నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు.

అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించి ఆహారం తయారీ సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించడంతో పాటు సిబ్బంది పరిశుభ్రత నిబంధనలను పాటించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పని చేయాలి

**- ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి - జిల్లాలో 335 గ్రామపంచాయతీలు - 2 వేల 874 వార్డు స్థానాలు - 3 విడతలలో 87 జోన్ లుగా ఏర్పాటు చేయడం జరిగింది - మొదటి విడత ఎన్నికలలో భాగంగా ఈ నెల 10వ తేదీన - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

మొదటి పేజీ తరువాయి...



జిల్లాలో 335 గ్రామపంచాయతీలు, 2 వేల 874 వార్డు స్థానాలకు 3 విడతలలో 87 జోన్ లుగా ఏర్పాటు చేయడం జరిగిందని, జోనల్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి రూట్ మ్యాప్, పోలింగ్ కేంద్రాలలో వసతులు, నెట్ వర్క్ పై నివేదికలను ఈ నెల 5వ తేదీ



లోగా సమర్పించాలని తెలిపారు. మొదటి విడత ఎన్నికలలో భాగంగా ఈ నెల 10వ తేదీన ఉదయం 9 గంటలకు ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలకు రిపోర్టు చేసిన ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు వారికి సంబంధించిన పోలింగ్ కేంద్రాల ఎన్నికల సామాగ్రి అందజేసి వారిని పోలింగ్ కేంద్రాలకు తరలించాలని తెలిపారు. ఈ నెల 11వ తేదీ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించి మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ ప్రక్రియ చేపట్టాలని, ఫలితాలు వెలువరించి ఉపసర్పంచ్ ఎన్నికలు నిర్వహించి తిరిగి సిబ్బందిని స్వీకరణ కేంద్రాలకు తీసుకువచ్చే వరకు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో వసతుల కల్పన, భోజన ఏర్పాట్లు చూడాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు తమ మండలంలో పంపిణీ కేంద్రము వద్ద ఏర్పాట్లు, ఎన్నికల సిబ్బందికి భోజన వసతి, అల్పాహారం ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. నోడల్ అధికారులు ఎన్నికల సామాగ్రి సిబ్బందికి శిక్షణ, వాహనాల ఏర్పాట్లు పర్యవేక్షించాలని, అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లాలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, మండల ప్రత్యేక అధికారులు, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా

**....అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీ చేసిన మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్**

**మంచిర్యాల ప్రతినిధి సూర్య మేజర్ న్యూస్**

గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ అసాంఘిక కార్యకలాపాలతో భయభ్రాంతులకు గురిచేస్తూ ప్రజా జీవనానికి విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పని మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ హెచ్చరించారు. బుధవారం రాత్రి తాళ్ళగురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలోని కన్నాల గ్రామ పంచాయితీ పరిధిలో నేర ప్రవృత్తి కలిగిన రౌడీషీటర్ల ఇండ్లను డీసీపీ ఆకస్మిక తనిఖీ చేసి వారి కదలికల వివరాల పై ఆరా తీసిసారు. వారికీ కౌన్సిలింగ్ ఇచ్చి రానున్న గ్రామపంచాయతీ ఎలక్షన్స్‌లో ఎలాంటి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సత్ప్రవర్తన దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఎటువంటి గొడవలు చేయవద్దని, ఒకవేళ ఎవరైనా గొడవలు చేసినట్లయితే పీడీ యాక్ట్ పెట్టి జైలుకు పంపిస్తామని వారిని హెచ్చరించారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులు ప్రతి ఒక్కరిపై నిఘా ఏర్పాటు చేశామని, ఏ చిన్న తప్పు చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే పాత నేరస్థులను కట్టడి చేసేందుకు మంచిర్యాల జోన్ పోలీసు కార్యాచరణ రూపొందించి, నిఘా పెంచి అన్ని కోణాల్లో దృష్టి సారించిందని అన్నారు. ఇప్పటికే జిల్లాలో గత ఎన్నికల కేసుల్లో గొడవల్లో ఉన్న పాత నేరస్థులు, రౌడీ షీటర్స్ లను బైండోవర్ చేసి మళ్ళీ ఇతర నేరాలకు పాల్పడకుండా వారి కదలికల పై నిఘా ఉంచామని అన్నారు. ఎవరైన బైండోవర్ ఉల్లంఘించి గొడవలకు గాని ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపి. రవికుమార్,బెల్లంపల్లి రూరల్ సిఐజ హనోక్ , తాళ్ళ గురుజాల ఎస్సై రామకృష్ణ ఎస్సై తదితరులు పాల్గొన్నారు.

**ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా**

## రోశయ్య సేవలు చిరస్మరణీయం

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మొదటి పేజీ తరువాయి...

గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాన భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా యువజన క్రీడ సేవల అధికారి హనుమంత్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, ఇతర అధికారులతో కలిసి హాజరై రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా ఎన్నో సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసి రాష్ట్రాన్ని వినూత్న సంస్కరణలతో అభివృద్ధి చేశారని తెలిపారు.. అనంతరం తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పని చేసి విశిష్ట సేవలు అందించారని తెలిపారు. రాజకీయాలలో స్వచ్ఛమైన వ్యక్తిగా గుర్తింపు పొందారని, రోశయ్య వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహనీయుల ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

మొదటి పేజీ తరువాయి...

ఈ సమావేశంలో భాగంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఉపసర్పంచ్ ఎన్నికల ఎన్నిక పారదర్శంగా జరపాలన్నారు. ఇప్పటివరకు పూర్తి చేసిన నామినేషన్ల ప్రక్రియ, ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు సభ్యుల వివరాలను జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలకు పట్టిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు అందరికీ శిక్షణను పూర్తి చేయాలని చెప్పారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులందరూ పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ సమావేశం మందిరం నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. 400 సర్పంచ్ స్థానాలకు గాను 62 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం కాగా, 474 వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవమైనట్లు వివరించారు. జిల్లాలో నామినేషన్ ప్రక్రియకు ఎటువంటి ఇబ్బందులు కలుగలేదని పేర్కొన్నారు. అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్వో స్టేజ్ 2 జోనల్ అధికారులు వెంటనే పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లే రోడ్డు మార్గాలను పరిశీలించాలని వివరించారు. నిర్దేశించిన జాబితా ప్రకారం పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నాయో లేదో చూడాలని చెప్పారు. సిబ్బంది, ఎన్నికల సామాగ్రి తరలింపునకు అనువైన వాహనాలను వెంటనే సమకూర్చాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంక్షేమ శాఖకు సంబంధించి, అంతర్జాతీయ మహిళా హింస వ్యతిరేక వారోత్సవాల గోడ ప్రజలను కలెక్టర్, అధికారులు కలిసి ఆవిష్కరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఏఎస్పీ ఉపేంద్రా రెడ్డి, డిపిఓ శ్రీనివాస్, జెడ్పీ సీఈవో శంకర్, డీఈవో భోజన్న, డీఆర్డీవో విజయలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి-రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

మొదటి పేజీ తరువాయి..

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ సమావేశం మందిరం నుంచి జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్వో స్టేజ్ 2



జోనల్ అధికారులు వెంటనే పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లే రోడ్డు మార్గాలను పరిశీలించాలని వివరించారు. నిర్దేశించిన జాబితా ప్రకారం పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నాయో లేదో చూడాలని చెప్పారు. సిబ్బంది, ఎన్నికల సామాగ్రి తరలింపునకు అనువైన వాహనాలను వెంటనే సమకూర్చాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అబ్జర్వర్ టి. వెంకన్న, ఎల్. విజయ, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతు విగ్రహం చుట్టు పిచ్చి మొక్కలు

**- పట్టించుకోని నాయకులు**



**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**
రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని నాయకులు చెబుతున్నారు . అయితే ఆలాంటి రైతు పండించిన ధాన్యాన్ని అరబెట్టె మార్కెట్ యార్డ్ యందు గత ప్రభుత్వంలో రైతు విగ్రహాన్ని ఏర్పటు చేశారు. అయితే ఎంతో ప్రధాన్యమున్న రైతు విగ్రహం చుట్టు పిచ్చి మొక్కలు మొలిచి విగ్రహం చుట్టు ఎపుగా పెరిగాయి. మార్కెట్ యార్డ్ యందు ధాన్యాన్ని అరబెట్టదానికి వస్తున్న రైతులు అక్కడి పిచ్చి మొక్కలను చూసి, ఆధికారులు, నాయకులు వచ్చి వెళుతున్నా పిచ్చి మొక్కలను తొలగించడం లేదని అంటున్నారు. వెంటనే మార్కెట్ కమిటి చైర్మన్, మార్కెట్ కమిటి డైరెక్టర్ లు, నాయకులు స్పందించి రైతు విగ్రహం చుట్టు పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించలని రైతులు కోరుతున్నారు.

## పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి - రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని


మొదటి పేజీ తరువాయి...




జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 335 గ్రామపంచాయతీలు, 2 వేల 874 వార్డు స్థానాలకు 3 విడతలుగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చివరి విడత ఎన్నికల కొరకు సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలో 3 విడతల ఎన్నికల కొరకు 87 జోన్లుగా ఏర్పాటు చేయడం జరిగిందని, మండల ప్రత్యేక అధికారులు, జోనల్ అధికారులు, నోడల్ అధికారులు, తహసీల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, పోలీసు శాఖల సమన్వయంతో ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ ప్రక్రియలో ఎన్నికల నియమావళిని - రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

# పకడ్బందీగా అమలు చేయాలి



**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**
రాష్ట్రంలోని సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు 3 విడతలుగా జరగనున్న పోలింగ్ ప్రక్రియలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల కమిషన్ సభ్యులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులతో పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 నేపథ్యంలో పోలింగ్ ప్రక్రియ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని సమర్థవంతంగా అమలు చేయాలని, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల చివరి విడత నామినేషన్ల ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. 3వ విడతలో నిర్వహించే ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిబంధన 15 ప్రకారం ఎన్నికల ప్రకటన, ఫారాలు జారీ చేయాలని, ఉప సర్పంచ్ ఎన్నిక పరోక్షంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ, ఫారం 14, 20 వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియలో నెలకొన్న సమస్యలు, అందిన ఫిర్యాదుల పరిష్కారంపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు. నివేదికలు, టి - పోల్ ఎంట్రీలు, రికార్డులు, మిస్ మ్యాచ్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.




జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో 306 గ్రామపంచాయతీలు, 2 వేల 680 వార్డు సభ్యుల స్థానాలకు 3 విడతలలో ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని, అధికారులకు, సిబ్బందికి తగు శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 6 మంది సర్పంచ్ లు, 268 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని, టి - పోల్ ఎంట్రీ, లు పూర్తిగా మ్యాచ్ అయ్యాయని తెలిపారు. 72 వెబ్ కాస్టింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి, 26 సూక్ష్మ పరిశీలకులను నియమించడం జరిగిందని, పోస్టల్ బ్యాలెట్ సంబంధిత హ్యాండ్లింగ్ పంచాయతీ కార్యదర్శి పరిధిలో ఉంటుందని తెలిపారు. బ్యాలెట్ ప్యాకింగ్, నిర్వహణ బాధ్యతలు మండల పరిషత్ అభివృద్ధి అధికారికి కేటాయించడం జరిగిందని తెలిపారు. అధికారుల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, స్టేజ్ 2 ఆర్. ఓ. ల కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. సర్పంచ్ స్థానాల ఎన్నిక మొదటి విడతలో 6 స్థానాలు ఏకగ్రీవం కాగా 3 స్థానాలలో నామినేషన్లు రాలేదని, 81 స్థానాలలో పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎన్నికల అధికారి, పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి గణపతి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో**

# రౌడీషీటర్ల కౌన్సిలింగ్

**కన్నెపల్లి,డిసెంబర్04,సూర్య మేజర్ న్యూస్ :**
గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని లక్ష్యంగా పెట్టుకుని పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి రూరల్ సీఐ కార్యాలయంలో బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని రౌడీషీటర్లకు బెల్లంపల్లి. ఏసీపీ రవి కుమార్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ



మాట్లాడుతూ ఎన్నికల సమయంలో బెదిరింపులు, గుంపులుగా తిరగడం, అభ్యర్థులపై ఒత్తిడి తేవడం, మద్యం, డబ్బులు, బహుమతులు పంపిణీలో పాల్గొనడం, పోలింగ్ బూతుల వద్ద కలహాలు సృష్టించడం వంటి ఏ రకమైన అక్రమ చర్యలు జరిగినా కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. శాంతి భద్రతలు భంగం కలిగించే ప్రయత్నాలు, స్థానిక కలహాలు, గుంపుల రాజకీయాలు, అభ్యర్థులపై దౌర్జన్యం చేయడం నేరం అని సూచించారు. చట్ట ఉల్లంఘన చర్యలకు పాల్పడిన పీడీ యాక్ట్ సహా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ ఏ. రవికుమార్‌తో పాటు బెల్లంపల్లి రూరల్ సిఐ సి హెచ్ హనోక్,బెల్లంపల్లి టౌన్ సీఐ శ్రీనివాస్ రావు మరియు తాండూరు సీఐ దేవయ్య మరియు సబ్ డివిజన్ ఎస్ ఐ లు అందరూ పాల్గొన్నారు.

# సతీష్ రెడ్డిని సన్మానించిన కడెం కాంగ్రెస్ నాయకులు

**కడెం, డిసెంబరు 4,సూర్య మేజర్ న్యూస్ :**



ఇటీవల హైదరాబాద్ లో మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ద్వారా గోల్డెన్ నంది ఎక్సలెన్స్ అవార్డు పొందిన పొద్దుటూరి సతీష్ రెడ్డి ని కడెం మండల కాంగ్రెస్ నాయకులు కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ భూషణ్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్ యాదవ్ లు మాట్లాడుతూ , సతీష్ రెడ్డి ఎన్నో సేవా కార్యక్రమలు చేసినందుకు ఈ అవార్డు రావడం సంతోషకరమని , కరోనా మహమ్మారి సమయం లో నిరుపేదలకి నిత్యం నిత్యావసరాల సరుకులు అందిస్తూ, చలికాలం లో నిరుపేదలకి దుప్పట్లు పంచడం లాంటి ఎన్నో సేవా కార్యక్రమంలు చేసి ప్రజలకు సేవ చేసినందుకు గోల్డెన్ నంది ఎక్సలెన్స్ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వాజిద్ ఖాన్, మాజీ వైస్ ఎంపీపీ కట్ట శ్యామ్ సుందర్ , కాంగ్రెస్ నాయకులు కమలాకర్ , ఆకుల లచ్చన్న, తిరుపతి రెడ్డి , రాజేశ్వర్, తిరుపతి, పడిగేల రాజు , చంద్ర శేఖర్ , గౌస్ , రాజేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే అండర్ బ్రిడ్జి నుండి బైకులు ఆటోలు వెళ్లేందుకు వీలు కల్పించాలి

**బెల్లంపల్లి, డిసెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి కాల్ టెక్స్ ఏరియా రైల్వే అండర్ బ్రిడ్జి బైకులు, ఆటోలు వెళ్లేందుకు వీలు కల్పించాలని గురువారం రోజున



బెల్లంపల్లి రైల్వే అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ గోపి ను కలిసి సమస్యను గురించి పరిష్కరించేలా కృషి చేయాలని కోరిన టీపీసీసీ ఓబీసీ స్టేట్ వైస్ చైర్మన్ 13వ వార్డు మాజీ కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్, 12వ వార్డు మాజీ కౌన్సిలర్ నెల్లి శ్రీలత- రమేష్, 10 వ వార్డు మాజీ కౌన్సిలర్ చంద్రశేఖర్, మరియు కాంగ్రెస్ నాయకులు ఎంఎ సలీం. రైల్వే అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ కు సమస్యను వివరించగా సానుకూలంగా స్పందించడం జరిగింది. అవసరమైతే హైదరాబాదులోని రైల్వే జీఎం ను కూడా ఎమ్మెల్యే వినోద్ వెంకట స్వామి ఆధ్వర్యంలో కలిసి సమస్యను పరిష్కరించే దిశగా వెళ్తామని తెలపడం జరిగింది. బెల్లంపల్లి పట్టణ ప్రజలందరూ ఎదుర్కొంటున్న ఈ సమస్య పరిష్కారం కోసం ఎంత దూరమైన వెళ్లి సమస్య పరిష్కరించే దిశగా పోరాడుతామని తెలపడం జరిగింది.

# ఆదిలాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం



**ఆదిలాబాద్, డిసెంబర్ 04,సూర్య మేజర్ న్యూస్**

ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాదు పట్టణానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని స్వాగతం పలికిన పలువురు స్థానిక శాసన సభ్యులు పాయాల్ శంకర్, రాష్ట్రమంత్రులు జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, ఎం పి నగేష్, ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు పటేల్, గడ్డం వినోద్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు.ఈ సందర్భంగా రూ.260.45 కోట్లతో ఆదిలాబాదు పట్టణంలో పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు రూ.18.70 కోట్లతో ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 49 వార్డుల సమగ్ర అభివృద్ధి కోసం శంకుస్థాపన చేసారు అలాగే రూ.1.75 కోట్ల పెట్టుబడితో ఇందిరా మహిళా శక్తి క్రింద స్వయం సహాయక మహిళా సంఘాలతో పెట్రోల్ బంక్ స్థాపనకు శంకుస్థాపన చేయడం జరిగింది.రూ.19.69 కోట్లుతో 160 స్వయం సహాయక సంఘాలకు రుణాల మంజూరు చేసారు రూ.200 కోట్లతో పట్టణ పరిధిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది 2 కోట్లతో మహాలక్ష్మి వాడ మరియు విద్యానగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో అదనపు గదుల నిర్మణం, ఆధునికీకరణకు శంకుస్థాపన చేసారు పట్టణ భద్రతను మరింత బలోపేతం చేసి, శాంతి-భద్రతల పరిరక్షణను అత్యున్నత స్థాయిలో కొనసాగించేందుకు తెలంగాణ ప్రభుత్వం సంకల్పబద్ధంగా పలు నిర్ణయాలు తీసుకుంది. ఆదిలాబాద్ పట్టణంలోని సంజయ్ నగర్ ప్రాంతంలో రూ.11.93 కోట్లతో 18 పోలీస్ క్వార్టర్స్, 2.6 కోట్లుతో 3 ఇంటెలిజెన్స్ విభాగం క్వార్టర్స్, 2 కోట్లతో భరోసా కేంద్రం ప్రారంభం పట్టణ అభివృద్ధికి, పరిశ్రమల పురోగతికి, ప్రజల దైనందిన జీవన విధానానికి అత్యంత కీలకమైన అంశం స్థిరమైన మరియు నిరంతర విద్యుత్ సరఫరా. ఈ క్రమంలో ఆదిలాబాద్ ఆపరేషన్ సర్కిల్ పరిధిలో ఉన్న రూ. 231.24 లక్షల నిధులతో కొత్త కలెక్టరేట్ సమీపం వద్ద టీజీఎన్‌పీడీసీఎల్ ద్వారా 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంఖు స్థాపన.చేయడం జరిగింది

## వాంకిడిలో వేడెక్కిన ప్రచారం

**వాంకిడి, డిసెంబర్ 4,సూర్య మేజర్ న్యూస్ :** పంచాయతీ ఎన్నికల వేళ వాంకిడి మండలంలో ప్రచారం వేడెక్కింది. బుధవారం ఎన్నికల కమిషన్ సర్పంచ్, వార్డు సభ్యుల గుర్తులను ప్రకటించడంతో అభ్యర్థులు తమ తమ గుర్తులతో ప్రజల మధ్యకి వెళ్లి ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు.సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దుర్గం దుర్గాజీ ప్రచారం ముమ్మరం చేశారు. గ్రామంలోని ప్రతి వీధి, వాడలో పర్యటిస్తూ ప్రజలకు తన గుర్తు, తన పనితీరును వివరించి మద్దతు కోరుతున్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ముందుండి, అభివృద్ధిని తీసుకొస్తానని హామీ ఇస్తున్నారు. మరోవైపు ఇతర అభ్యర్థులు కూడా తమ తమ బలగాలతో ప్రచారం వేగవంతం చేశారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నం సాగిస్తున్నారు. ప్రచారం మొదలైన మొదటి రోజునే మండలంలో రాజకీయ చర్చలు, ప్రచార హడావిడి విస్తరించాయి.ఎన్నికల రోజులు దగ్గరపడుతున్న కొద్దీ ప్రచారం మరింత ఉత్కంఠభరితంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## పార్టీ అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా ముందుకెళ్లాలి : ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**జన్నారం, డిసెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కోరారు. గురువారం జన్నారం మండలం చింతలపల్లికి చెందిన పలువురు నాయకులు ఉట్నూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ను శాలువాతో సన్మానించారు. అనంతరం పలువురు బిఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. అనంతరం బొజ్జు పటేల్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపల్లికి చెందిన నాయకులు కాశెట్టి రాజన్న, వొజ్జల లచ్చన్న, కంటెం సత్తన్న, బండ్ల శేఖర్, గాజుల రమేష్, చెట్పల్లి సత్తన్న తదితరులున్నారు.

## మోసం నర్మద-మల్లేష్ (జర్నలిస్టు) దంపతుల జ్ఞాపకార్థం అన్నదానం


బెల్లంపల్లి, డిసెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్: బెల్లంపల్లి పట్టణంలో గురువారం రోజున జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 375వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని, దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ రోజు 375 వ సారి దాత మోసం నర్మద-మల్లేష్ కుమార్ (జర్నలిస్టు) దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి మిత్రులు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు తోటి బెల్లంపల్లి జర్నలిస్టు మిత్రులు మరియు జనహిత సేవా సమితి కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్, కార్యవర్గ సభ్యులు నిచ్చకోల గురుస్వామి, బోనాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.




# పగలు ప్రచారం.. రాత్రి మంతనాలు.

- ప్రధానంగా కుల పెద్దలతో సంప్రదింపులు
- సామాజిక వర్గాల వారీగా సమావేశాలు
- గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రయత్నాలు
- ముందస్తుగా హామీలు, నజరానాలు









**లక్షెట్టిపేట,డిసెంబర్ 04,సూర్య మేజర్ న్యూస్ :**

పల్లె పోరు జోరందుకున్నది. ఇప్పటికే మొదటి, విడత ఎన్నికలకు నామినేషన్ల పర్వం ముగిసింది. బుధవారం నుంచి రెండో విడత నామినేషన్ల సమర్పణ మొదలయ్యింది. ఈ క్రమంలో గ్రామాల్లో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తల సందడి కొనసాగుతోంది. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, మద్దతు ఇస్తున్న నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలుస్తున్నారు. పగలు ప్రచారం చేస్తూనే, రాత్రి వేళ మంతనాలలో నిమగ్నం అవుతున్నారు. విజయమే లక్ష్యంగా ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నారు. తమ అనుచరుల్లో ముఖ్యులను రంగంలోకి దించి, ఓటర్లను ఆకర్షించేందుకు యత్నిస్తున్నారు. సామాజిక వర్గాల వారీగా మద్దతు కూడ గట్టడం లో తలమునకలు అవుతున్నారు. అందుకు కుల పెద్దలను సంప్రదిస్తున్నారు.

పోలింగ్ బూత్‌ల వారీగా ఉన్న ఓట్లను సామాజికవర్గాల వారీగా ఓటర్ల మద్దతు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. గెలుపు ఓటముల పై ప్రభావం చూపించే పోలింగ్ బూత్ లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. అందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. కుల సంఘాల్లో జిల్లా స్థాయి పదవుల్లో ఉన్న వారిని మచ్చిక చేసుకునే పనిలో పడ్డారు.




### పలకరింపులు.. సంప్రదింపులు

ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు, కులాలు, మతాల వారీగా ఓటర్లను గుర్తించి ఆయా వర్గాలకు చెందిన పెద్దలతో మంతనాలు సాగిస్తున్నారు. నమయం దొరికినప్పుడల్లా ఫోన్లు చేసి, ఆప్యాయంగా పలుకరిస్తూ మద్దతు కోరుతున్నారు. స్థానిక సమస్యలు, భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను ప్రస్తావిస్తున్నారు. తమను గెలిపిస్తే సమస్యలు పరిష్కరిస్తామని, అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తామని భరోసా ఇస్తున్నారు. అయితే ప్రస్తుతం పోటీలో ఉండే అభ్యర్థులు అనుచరుల విషయంలో కొంత సందిగ్ధానికి గురవుతున్నారు. ఉదయం ఓ అభ్యర్థికి మద్దతు ఇస్తూనే, రాత్రి వేళ మరో అభ్యర్థితో కలిసి కాలనీల్లో పర్యటిస్తున్నారు. మీకే ఓట్లు వేయిస్తామంటూ చెప్తూ వారితో మమేకం అవుతున్నారు. ఒక్కక్కరిగా కాకుండా కొంత మందిని వెంటేసుకువెళ్తున్నారు. వారిని బుజ్జగించి, తమ వెంటే ఉండేలా చూసుకునేందుకు అభ్యర్థులు తంటాలు పడుతున్నారు. తీరా ఎన్నికల వేళకు ఎవరు ఎవరికి మద్దతుగా నిలుస్తారో, విజయానికి సహకరిస్తారో తెలియక సతమతం అవుతున్నారు. మొత్తానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో రాజకీయ వేడి రాజుకున్నది.

సూర్య www.suryaa.com



# రక్తదానం చేసిన కొండపల్లి మాజీ సర్పంచ్

**పెంచికల్ పేట్, డిసెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్**

పెంచికల్ పేట్ మండల కొండపల్లి గ్రామానికి చెందిన యువకుడు మాజీ సర్పంచ్ ఉపసి సంజీవ్ అత్యవసర సమయంలో ప్రజాలైఫ్ కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేషేంట్ కు రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. తక్షణం అవసరం అయిన పరిస్థితిలో, ఒక ఫోన్ కాల్ వచ్చిన వెంటనే కాగజ్ నగర్ కు వెళ్లి రక్తం దానం చేసి నిజాయితీ చూపించాడు. పేసెంట్ కుటుంబ సభ్యులు సంజీవ్ కు ధన్యవాదాలు తెలిపారు.




### జాతీయ స్థాయి ఫుట్బాల్ పోటీలకు

## ఆదివాసీ అమ్మాయిలు ఎంపిక

**తిర్యాణి, డిసెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని చింతపల్లి గ్రామానికి చెందిన మెంద్రపు హర్షిత, శ్వేత ఆసిఫాబాద్ బాలికల గురుకులం స్కూల్ ఫుట్బాల్ అకాడమీలో ఇద్దరు క్రీడాకారిణులు ఈనెల 16నుండి 23వ తేదీ వరకు ఝూర?ండ్ స్టేట్ రాంచి లో జరగబో యే జాతీయస్థాయి ఫుట్బాల్ పోటీల్లో ఆదివాసీ యువతులు ఎంపికైనారు. నవంబర్ నల్గొండ జిల్లా లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో అదిలాబాద్ జిల్లా జట్టుకు ఆడి మొదటి స్థానం సంపాదించిన అమ్ము గోత్ శ్వేత ,మేంద్రపు హర్షిక ఉత్తమ ప్రదర్శన కనబరిచి జాతీయస్థాయి పోటీలలో పాల్గొననున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ స్రవంతి మరియు ఫుట్బాల్ కోచ్ రవికుమార్, క్రీడాకారులు పలువురు అభినందించారు.




### దివ్యాంగులు ఆత్మస్థైర్యం తో ముందుకెళ్లాలి

## అత్యున్నత శిఖరాలు అధిరోహించాలి

### ఎంఈఓ సంధ్యారాణి

**ఖానాపూర్ టౌన్ డిసెంబర్ 4 సూర్య మేజర్ న్యూస్**

దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని,అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని ఖానాపూర్ మండల ఎంఈఓ సంధ్యారాణి అన్నారు. పట్టణంలోని భవితా కేంద్రంలో ఏర్పాటు చేసిన దివ్యంగా దినోత్సవ కార్యక్రమంలో ఆమె మాట్లాడినారు. విద్యార్థులకు ప్రత్యేక విద్య, స్పీచ్ థెరపీ, ఇంటి వద్దనే విద్య, అలింకో క్యాంపు ద్వారా వివిధ ఉపకరణాలు, ట్రాన్స్పోర్ట్, ఎస్కార్ట్, స్టైపెండ్, రీడర్ అలవెన్స్లు అందించ బడుతున్నా యని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దివ్యంగా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఆట పాటలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయన్న, మల్లేష్, రవీందర్, ప్రవీణ్ కుమార్, రవికాంత్, సరిత, గంగాధర్, లక్ష్మీ, శంకర్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.



### దత్త జయంతి సందర్భంగా దత్తాత్రేయ

## ఆలయంలో ప్రత్యేక పూజలు

### ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ ప్రతినిధి డిసెంబర్ 4, సూర్య మేజర్ న్యూస్.**

దత్త జయంతి సందర్భంగా సారంగాపూర్ మండలంలోని ప్యారామూర్, మలక్ చించొలి గ్రామాల్లోని దత్తాత్రేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి. అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు, మండల అధ్యక్షులు నరేష్ తో పాటు, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# భక్తి శ్రద్ధలతో దత్తాత్రేయ జయంతి

**ఆసిఫాబాద్ డిసెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్**

శ్రీ దత్తాత్రేయ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి బాబా ఆలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఇందారపు మధుకర్ శర్మ, అర్చకుడు ప్రశాంత్ శర్మ ఆధ్వర్యంలో సాయి బాబా, దత్తాత్రేయ,గణపతి విగ్రహాలకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం గీతా పారాయణం, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు చేపట్టారు. సాయిబాబా పల్లకి సేవ నిర్వహించి బాబాకు ప్రత్యేక హారతులు ఇచ్చారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. మండలంలోని నలుమూల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించారు.



### పెంచికలపేట్ మండలంలో

## జోరుగా స్థానిక సంస్థల ప్రచారాలు

### తమ అభ్యర్థులను గెలిపించుకోవడానికి

## వివిధ పార్టీల కసరత్తులు...

**పెంచికల్ పేట్, డిసెంబర్ 04,సూర్య మేజర్ న్యూస్**

పెంచికలపేట మండలంలో నామినేషన్లు ముగియడంతో గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రచారం జోరుగా జరుగుతోంది. అభ్యర్థులు సర్పంచ్ మరియు వార్డు సభ్య స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ముఖ్యంగా వాట్సాప్ గ్రూపులు, ఫేస్బుక్, ఇతర సోషల్ మీడియా వేదికల ద్వారా మద్దతుదారులను చేరుకుంటున్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో సమావేశాలు కలపడం, ప్రజలతో చర్చలు నిర్వహించడం ద్వారా పార్టీకి బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారు.కొన్ని గ్రామాల్లో అభ్యర్థులు వినూత్న పద్ధతుల్లో ప్రచారం చేస్తున్నారు, ఉదాహరణకు గ్రామాభివృద్ధి హామీలు, బాండ్ పేపర్లు ప్రెసెంట్ చేయడం.ఎన్నికల ప్రచారం సమయంలో అభ్యర్థులు ఖర్చులను తగ్గించడానికి ప్రయత్నిస్తున్నారు.ప్రస్తుతం ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ప్రచారం జరుగుతూ, నామినేషన్ల ప్రక్రియ పూర్తి అవుతుంది. సర్పంచ్, వార్డు సభ్యులకు వేర్వేరు గుర్తులు కేటాయిస్తారు.ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన తేకొలపడానికి ప్రచారం జరుగుతుంది, గ్రామాల్లో ప్రజల పాలన విషయమై చైతన్యాన్ని కల్పించేందుకు వివిధ పార్టీలు కృషి చేస్తున్నాయి.



### పోలీస్ సంక్షేమానికి మరో అడుగు

### -జిల్లాలో నూతన పోలీసు భవనాల ప్రారంభం

### ఆధునిక వసతులతో కూడిన నూతన పోలీసు భవనాలను

### ప్రారంభించిన రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి

**నిర్మల్ ప్రతినిధి డిసెంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**


నిర్మల్ జిల్లాలో రాష్ట్ర డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి తన పర్యటనలో భాగంగా ఎల్లపల్లి వద్ద పోలీస్ అధికారులు, సిబ్బంది కొరకు నూతనంగా నిర్మించిన భవనాలను ప్రారంభించారు. పోలీసు సిబ్బందికి మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ నిర్మాణాలు, భవిష్యత్లో నిర్మల్ పోలీసింగ్ను మరింత బలోపేతం చేయనున్నాయి. అనంతరం, నూతన జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా నిర్వహించారు. అనంతరం డీజీపీ మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన ఈ ఆధునిక భవనాలు పోలీసు సిబ్బందికి మెరుగైన పనిస్థలం, నివాస వాతావరణం అందించడమే కాకుండా, జిల్లాలో సేవల నాణ్యతను పెంచేందుకు దోహదపడతాయని అన్నారు. నిర్మల్ పోలీసింగ్ రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలని, ప్రజా సేవలో మరింత నిబద్ధతతో పనిచేయాలని అన్ని స్థాయి అధికారులను డీజీపీ సూచించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర డీజీపీ శ్రీ శివధర్ రెడ్డితో పాటు, ఎం.ఎల్.ఏ మహేశ్వర్ రెడ్డి, ఐ.జి.పి(పి అండ్ ఎల్)ఎండీ.టి.జి.పి.హెచ్.సి రమేష్, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్,పోలీస్ అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళా

**శ్రీరాంపూర్, డిసెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ ఐటిఐ శ్రీరాంపూర్ లో 08 డిసెంబర్ 2025 నాడు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళా (పి ఎం ఎన్ ఏ ఎం) నిర్వహిస్తున్నట్లు ఐటిఐ శ్రీరాంపూర్ ప్రిన్సిపాల్ టి. సుజాత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేషనల్ అప్రెంటిషిప్ మేళా నందు మల్టీ నేషనల్ కంపెనీలు మేళాలో పాల్గొంటున్నారు. కావున ఐటిఐ పాసైన విద్యార్థినీ, విద్యార్థులు తమ యొక్క సర్టిఫికెట్లను జిరాక్స్ పత్రాలతో, బయోడేటా ఒరిజినల్ ఫామ్ తో ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ శ్రీరాంపూర్ నందు ఉదయం 10 గంటల వరకు హాజరు కాగలరు. అర్హత కలిగిన వారు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ అప్రెంటిషిప్ ఇండియా గౌట్ డాట్ ఇన్ లో ముందుగా తమ యొక్క పేర్లను నమోదు చేసుకోగలరని అన్నారు.



GOVERNMENT OF TELANGANA
DEPARTMENT OF EMPLOYMENT AND TRAINING

O/o the Regional Deputy Director (App.), Warangal

Memo No.F/APP/PMNAM/DEC/2025 Dated: 02-12-2025

Sub:- Apprenticeship – O/o RDD(App.), Warangal – Prime Minister National Apprenticeship Mela (PMNAM) for the Month of December,2025 – Certain Instructions – Issued – Regarding.

Ref:- DET, TG, Hyderabad Memo No.F/PMNAM Mela/2024 Dated:02.12.2025.

With reference to the subject cited above, in view of the Prime Minister National Apprenticeship Mela (PMNAM) scheduled for the Month December-2025 on 2nd Monday i.e., on 08-12-2025.

The Principals mentioned at column 4 are hereby instructed to promote their ITI passed out candidates to PMNAM and Co-Ordinate with the Principals of Govt. ITI Kazipet, Srirampur, Sircilla, Dubbaka, and Govt. ITI(New) Nizamabad PMNAM Centers.

| Sl. No. | Name of the ITI PMNAM Mela centre. | Name of the District | Name of the officer nominated with Designation |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| 1 | Govt ITI Kazipet | Hanumakonda | 1.The Principal, Govt.ITI Warangal 2.The Principal, Govt.ITI Hanumakonda |
| 2 | Govt ITI Srirampur | Mancherial | 1.The Principal, Govt.ITI Mancherial |
| 3 | Govt ITI (New) Nizamabad | Nizamabad | 1.The Principal, Govt.ITI (M) Bodhan |
| 4 | Govt ITI Sircilla | Rajanna Sircilla | 1.The Principal, Govt ITI Karimnagar |
| 5 | Govt ITI Dubbaka | Siddipet | 1.The Principal, Govt. ITI Siddipet |

Further, the above Principals are instructed to inform to the Private ITI Managements under their jurisdiction to mobilize ITI Passed out candidates for Apprenticeship Mela scheduled on 08-12-2025 at the above PMNAM Centers.

Note: No Leave will be sanctioned on the day of Apprenticeship Mela.

Regional Deputy Director (App.), Warangal.

To
The above mentioned Principals of Govt. ITIs.

### జాప్యం లేకుండా సీఎంపిఎఫ్ సేవలు

## సీఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ కే గోవర్ధన్

**మందమర్రి, డిసెంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**

సీఎంపిఎఫ్ సేవలను జాప్యం లేకుండా ఉద్యోగులకు తరితగతిన అందించేందుకు కృషి చేస్తున్నామని సీఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ కే గోవర్ధన్ అన్నారు. గురువారం ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మందమరి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ అధ్యక్షతన సిఎంపిఎఫ్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ సీఎంపిఎఫ్, పెన్షన్ లకు సంబంధించిన లావాదేవిలు అన్నీ సి-కేర్స్ పోర్టల్ ద్వారా మాత్రమే జరుగుతున్నట్టు తెలిపారు. అలాగే కొత్తగా సీఎంపిఎఫ్ పెన్షన్ కి సంబంధించిన క్లెయిమ్స్ త్వరగతిన పూర్తి చేయడానికి ప్రయాస్ అనే పద్దతిని తీసుకువచ్చామని తెలిపారు. బొగ్గు మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు జీరో పెండింగ్ గా సీ.ఎం పి.ఎఫ్ పెన్షన్ సంబంధించిన క్లైములను సెటిల్ చేస్తున్నామని అన్నారు. మధ్యవర్తులు ప్రమేయం లేకుండా సీ.ఎం.పి.ఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చని తెలిపారు. కార్మికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ ఈ ప్రయాస్ ద్వారా సీ.ఎం.పి.ఎఫ్, పెన్షన్ కి సంబందించిన సమస్యలు లేకుండా చూసేందుకు ప్రయత్నిస్తు చర్యలు తీసుకుంటున్న అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఓ టు జిఎం జి.ఎల్ ప్రసాద్, సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ కే గోవర్ధన్, సీనియర్ పర్సనల్ అధికారి శంకర్, సీఎంపిఎఫ్ రీజినల్ కార్యాలయ సిబ్బంది, అన్ని గనుల సంక్షేమ అధికారులు, క్లరికల్ సిబ్బంది పాల్గొన్నారు.





### మాజీ ముఖ్యమంత్రి రోశయ్య వర్ధంతి కార్యక్రమం

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్

**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**

కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, అధికారులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రిగా, మంత్రిగా ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా బిసి, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ అధికారులు శ్రీనివాస్, అంబాజీ, మోహన్ సింగ్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మేనేజరు నరసింహా రెడ్డి, హార్టికల్చర్ అధికారి రమణ, ఎల్డీఎం రామ్ గోపాల్, కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులు సూర్యారావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పేద రైతులకు అరచేతిలో వైకుంఠం చూపించిన గత పాలకులు

**-కంపెనీల పేరు చెప్పి పేదల భూములు దోచుకున్నరు**

**-ఇసుక దందా కోసమే జగన్నాథ్ పూర్ ప్రాజెక్ట్ నిలిపేశారు.: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

**కాగజ్నగర్, డిసెంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిరిపూర్ నియోజకవర్గంలోనిస్థానిక ప్రజల కోసం కంపెనీలు పెడుతున్నామని,భూమి ఇచ్చిన వారికి ఉద్యోగం కూడా ఇస్తామని నమ్మించి పేదల భూములను గుంజుకొని బినామీల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించి కంపెనీ ఏర్పాటు చేయకుండా ప్రజలను మోసం చేశారని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. స్థానిక సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఈ రోజు గురువారం ఆయన కాగజ్ నగర్ మండలంలోని జగన్నాథపూర్ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇప్పటివరకు జగన్నాథపూర్ ప్రాజెక్టు పాలకులు ఎందరు మారినా ఎందుకు పూర్తిచేయలేదని ప్రశ్నించారు. గత పాలకులు జగన్నాథపూర్ ప్రాజెక్టును ఇసుక దందా చేయడానికే వాడుకున్నారని ఆరోపించారు.



ప్రాజెక్టు కట్టకుండా, కాలువలు తవ్వి వదిలేశారని, ప్రజలు కాగజ్ నగర్ వెళ్లడానికి కనీసం బ్రిడ్జి కూడా నిర్మించలేకపోయారని విమర్శించారు. సిర్పూర్ నియోజకవర్గంలో నాకు బంధువులు, కుటుంబ సభ్యులు ఎవరూ లేరని,ఆస్తులను కుటుంబ సభ్యలకు పంచడం, కాంట్రాక్టులు బంధువులకు ఇవ్వడం వంటి పనులు చేయనని, నేను ఇతర ప్రాంతాల నుండి బంధువుల కుటుంబాలను ఇక్కడికి తీసుకొచ్చి దోపిడీ చేయనన్నారు. సిర్పూర్ ప్రజలే నా కుటుంబ సభ్యులని స్పష్టం చేశారు.ఇక్కడి ప్రజల అభివృద్దే నాకు ముఖ్యమన్నారు. బోరిగాం,జవాజిగూడ ప్రజలు కాగజ్ నగర్ రావడానికి రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వందేళ్ల నుండి ఈ గ్రామం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. జవాజిగూడ గ్రామానికి చెందిన మహిళలు అంగన్ వాడీ సబ్ సెంటర్ కావాలని, పాఠశాలకు ఇద్దరి బదులు ఒకరే టీచర్ ఉన్నారని, యువతకు ఉపాధి అవకాశాలు కావాలని అడిగారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి మాట్లాడారు, వారితో బోర్డుపై లెక్కలు చేయించి బహుమతి ఇచ్చి ప్రోత్సహించారు, ఇంకా బాగా చదువుకోవాలని చెప్పారు. రాబోయే స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో తాము బలపరిచిన అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విద్య,వైద్యం, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, సీనియర్ నాయకులు కొంగ సత్యనారాయణ, మండల కన్వీనర్ పర్వతి అంజన్న, మహేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న టీఎన్జీవో సభ్యత్వ నమోదు

**మంచిర్యాల టౌన్, డిసెంబర్ 4, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా గవర్నమెంట్ ఐటీఐ, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, రెవెన్యూ డివిజనల్ ఆఫీసు లో టీఎన్జీవో మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా టీఎన్జీవో, జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి విచ్చేయగా విశిష్ట అతిథులుగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి




భూముల రామ్మోహన్ కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు కోశాధికారి ఏ.సతీష్ కుమార్ ఆధ్వర్యంలో లోఐటీఐ డిపార్ట్మెంట్ల నుంచి మొత్తం 102 నాన్ గెజిటెడ్ ఉద్యోగులు టీఎన్జీవో సభ్యత్వం తీసుకున్నారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని అన్ని యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు నిరంతరాయంగా కష్టపడి, అన్ని శాఖల ఉద్యోగులు డిసెంబర్ 10 లోపు సభ్యత్వం పూర్తిచేసి,రాష్ట్రంలోనే మంచిర్యాల జిల్లా ఆదర్శంగా ఉండాలని కోరారు.జిల్లాలోని ఉద్యోగులకు ఎటువంటి సమస్యలు ఉన్న టీఎన్జీవో మంచిర్యాల జిల్లా సమస్యల పరిష్కారంలో ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో మంచిర్యాల జిల్లా మాజీ సంయుక్త కార్యదర్శి వై.రమేష్, ఉపాధ్యక్షులు శ్రీధర్ రాజు,సంయుక్త కార్యదర్శి శ్రీమతి పద్మ లత, మంచిర్యాల యూనిట్ కార్యదర్శి అజయ్ ప్రశాంత్, ఉపాధ్యక్షులు ప్రకాష్, ఐటీఐ శాఖ, రెవెన్యూ శాఖ, వైద్య శాఖ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి సక్రమంగా పాటించండి
# ఎన్నికల సాధారణ పరిశీలకులు పి.మనోహర్

**లక్షెట్టిపేట, డిసెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్**

రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మొదటి విడతలో హాజీపూర్, లక్షెట్టిపేట్, దండేపల్లి, జన్నారం మండలాల్లో జరుగుతున్న ఎన్నికలలో సర్పంచ్ గా పోటీ చేస్తున్న అభ్యర్థులకు గురువారం లక్షెట్టిపెట్ లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామపంచాయతీ ఎన్నికల రాష్ట్ర స్థాయి ఎన్నికల పరిశీలకులు పి మనోహర్ మాట్లాడుతూ.. అభ్యర్థులందరూ సామరస్య పూర్వకంగా ఎన్నికల నిర్వహణకు సహకారం అందించాలని, ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయవద్దని కోరారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్, అదనపు ఎన్నికల అధికారి పి. చంద్రయ్య మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామస్థాయి ఎన్నికలు చాలా కీలకమని కావున ఇట్టి ఎన్నికలలో అభ్యర్థులందరూ ఎలాంటి కులమత విద్వేషాలకు పోకుండా



సామరస్య వాతావరణం లో ఎన్నికలు జరుపుకొని గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని సూచించారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు ఈ. రాజేశ్వర్ మాట్లాడుతూ సర్పంచ్ అభ్యర్థికి ఒక లక్ష యాభై వేల రూపాయలు, వార్డు అభ్యర్థికి 30 వేల రూపాయలు ఖర్చు చేయడానికి పరిమితి ఉంటుందని అభ్యర్థులందరూ దీని దృష్టిలో ఉంచుకొని నూతనంగా తెరిచిన బ్యాంక్ అకౌంట్ ద్వారా ఎన్నికల లావాదేవీలు జరిపి, ఎన్నికల ఖర్చులను మండల స్థాయిలో ఉన్న సహాయ వ్యయ పరిశీలకులకు అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నరేష్ కుమార్ మాట్లాడుతూ అభ్యర్థులందరూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలకు జరుపుకోవాలని, ఎక్కడ కూడా లా అండ్ ఆర్డర్ సమస్య రాకుండా పోలీస్ వారు సూచించి ఇచ్చిన సమయంలోనే సమావేశాలు, ర్యాలీలు నిర్వహించి పోలీస్ వారికి సహకరించాలని, పోలీస్ శాఖ సూచనలు గమనించాలని కోరారు. ఈ సందర్భంగా హాజీపూర్ తహశీల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే మాట్లాడుతూ అభ్యర్థులకు సంబంధించి సమావేశాలకు గాని, ర్యాలీలకు గాని, లౌడ్ స్పీకర్ల గాని వారు ఉపయోగించే ఒక వాహనానికి కానీ స్థానిక తహసీల్దార్ నుండి పర్మిషన్ లెటర్ తప్పనిసరిగా తీసుకోవాలని, ఈ పర్మిషన్ లకు స్థానిక ఎస్.హెచ్.ఓ. నుండి రికమాండ్ అయిన తరువాతనే తహశీల్దార్ పర్మిషన్ ఇస్తారని సూచించారు.



ముఖ్యంగా 11 వ తేదీన ఎన్నికలు, ఫలితాల అనంతరం ఎలాంటి ర్యాలీలు గాని సమావేశాలకు గాని అనుమతి లేదని, ఇది గమనించి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట్, దండేపల్లి, జన్నారం తహశీల్దార్లు ఏ.దిలీప్ కుమార్ రోహిత్ దేశ్పాండే, రాజ మనోహర్ రెడ్డి 4 మండలాల సబ్ ఇన్స్పెక్టర్లు స్వరూప్ రాజ్, గోపతి సురేష్, తహసీద్దీన్, అనూష, తిరుపతి, లక్షెట్టిపెట్ ఎంపీడీవో సరోజ, సహాయ వ్యయ పరిశీలకులు, మాస్టర్ ట్రైనర్లు సర్పంచ్ కొరకు పోటీ చేయు నాలుగు మండలాల్లోనే అభ్యర్థులు అవగాహన సదస్సులో పాల్గొన్నారు.

## తేజాపూర్ సర్పంచ్ గా తొలి
# నామినేషన్ వేసిన సుంకరి వసుంధర

**నేరడిగొండ, డిసెంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల



పర్వం మొదలైంది. తేజాపూర్ సర్పంచ్గా తొలి నామినేషన్ సుంకరి వసుంధర గురువారం నామినేషన్ పత్రాలను ఎలక్షన్ అధికారులకు అందజేశారు. అలాగే మండలంలోని గ్రామ వార్డు సర్పంచ్ పోటీలకు హరతగల అభ్యర్థులు పోటీకి సన్నద్ధంగా ఉన్నారు. కొన్ని గ్రామల సర్పంచ్గా అభ్యర్థులు నామినేషన్ వేశారు.

# బిఆర్ఎస్ పార్టీ లో చేరికలు

**పెంచికల్ పేట్, డిసెంబర్ 05, సూర్య మేజర్ న్యూస్**

పెంచికల్ పేట్ మండలం కమ్మర్గాం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ లో భారీగా చేరికలు జరిగాయి. గ్రామ పంచాయతీ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి పొర్తెట్టి కళావతి పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సమక్షంలో గ్రామానికి



చెందిన పలువురు పార్టీలో చేరారు. గ్రామ అభివృద్ధి, ప్రజలకు చేరువైన నాయకత్వం కోసమే బీఆర్ఎస్ ను ఎంచుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉరివేసుకొని మాజీ ఎంపిటిసి ఆత్మహత్య

**ఖానాపూర్ టౌన్ డిసెంబర్ 4 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం ఎర్వచింతల్ గ్రామానికి చెందిన బండారి రవీందర్(54) మాజీ ఎంపీటీసీ గురువారం రోజు ఉదయం 5 గంటల సమయంలో తన ఇంటి పక్కన గల పశువుల కొట్టంలో ఉరివేసుకొని



ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అందరితో కలిసిమెలిసి ఉండే ఈయన చనిపోవడంతో ఎర్వచింతల్ గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. ఈయన భార్య బండారి పుష్ప సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉంది. ఈ మధ్యనే ఇతను కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరినారు. ఎన్నికల దృష్ట్యా ఏదైనా రాజకీయ ఒత్తిళ్ల కారణంగా ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని ఆయన భార్య ఫిర్యాదు చేసినట్లు ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.




# ప్రధానోపాధ్యాయుడిని సన్మానించిన
## ఎంఈఓ వాసాల ప్రభాకర్

**కాగజ్నగర్,డిసెంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి. మండలంలోని వేంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కటకం మధుకర్ ను కాగజ్నగర్ మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్, కాగజ్నగర్ ఆశ్రమ పాఠశాల జిహెచ్ఎం. సిహెచ్ ప్రసాద్, బాబాసాగర్ జెడ్పిహెచ్ఎస్ జిహెచ్ ఎం జెడ్పిహెచ్యస్ సత్యనారాయణ,



వెంకట్రావు పేట పిఎస్ హెచ్ఎం డి. లింగారెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాసాల ప్రభాకర్ మాట్లాడుతూ మధుకర్ జిల్లా సైన్స్ అధికారిగా విద్యార్థులకు సైన్స్ పట్ల పెద్ద ఎత్తున అవగాహన కల్పించారని అందుకు ఆయనను అధికారులు, నాయకులు సత్కరించారని అవార్డులు కూడా అందించారని, సేవా భావం, పాఠశాల అభివృద్ధి పట్ల నిబద్ధత, విద్యార్థుల శ్రేయస్సు కోసం ఆయన తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్య మంత్రి కి ఘన నివాళులు

**మంచిర్యాల టౌన్, డిసెంబర్ 4,సూర్య మేజర్ న్యూస్**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి రోషయ్య వర్ధంతి సందర్భంగా గురువారం మంచిర్యాల నగర పాలక సంస్థ లో రోషయ్య కు ఘన నివాళులు అర్పించారు.నగర్ పాలక సంస్థ అధికారులు రోషయ్య చిత్ర



పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నగరపాలక సంస్థ అధికారులు మాజీ ముఖ్య మంత్రి రోషయ్య సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ రాజ్ మనోహర్,నగర్ పాలక సంస్థ మేనేజర్ కరుణాకర్, నాగారపాలక సంస్థ ఉద్యోగులు, తదితరులు పాలుగోన్నారు.

# జోరుగా సాగుతున్న అక్రమ ఇసుక దందా?

**కాగజ్నగర్, డిసెంబర్ 4, సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ మండలంలోని అందవెల్లి పెద్ద వాగు బ్రిడ్జి దగ్గరి నుండి అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని, అనుమతులు లేకుండా భారీ ఎత్తున ఇసుక రవాణా జరుగుతుందని, కానీ సంబంధిత అధికారులు ఎందుకో చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రతిరోజు వేకువ జాము నుండే ఎన్నో ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుక రవాణా బాహాటంగా జరుగుతున్న పట్టించుకునే నాథుడే లేడని? ఇది నిత్యం జరిగే జగమెరిగిన సత్య దంధా అని, ఇదంతా ఓపెన్ సీక్రెటే నని ఎవరిని ఎలా మేనేజ్ చేయాలో అలా ఇసుక ట్రాక్టర్ల యజమానులు మేనేజ్ చేస్తున్నారని ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టి ప్రభుత్వానికి రావలసిన రాయల్టీ డబ్బులను ఎగ్గొట్టకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

